# పిల్లలు పెద్దలు

జి. రామకృష్ణ



'ఏమండీ! మీరు పనిలోవున్నారా?' అని అడుగుతూ నా సమాధానంకోసం ఆగకుండానే 'ఏమండోయ్! కాసేపు మీ దస్త్రం కట్టేందుకు వీలుంటుందా?' అని మరో ప్రశ్న విసిరింది శ్రీమతి.

ఉన్నానని మొదటి ప్రశ్నకు, వీలుండదని రెండో ప్రశ్నకు సమాధానం చెప్పుదామని వెనక్కు తిరిగాను.

అప్పటికే శ్రీమతి గదిలోకి వచ్చేసింది. నా సమాధానం యింకా బయటకు రానే లేదు. కవరులోంచి ఉత్తరంతీస్తూ 'దీన్ని చదువుకోండి... నా ఫ్రెండు మావూరు దమయంతి లేదూ...తరచు నాకు ఉత్తరాలు వ్రాస్తూ వుంటుంది, అదివ్రాసింది యీ వుత్తరం. చాలాబాగుంది చదవండి' అని టేబిలుపైన పడేసింది.

తెప్పరిల్లుకోవడానికి నాకు ఒకటిరెండు నిమిషాలు పట్టింది. ఆ వుత్తరం అయిదారు పేజీలుంది. అంత పెద్దవుత్తరం వ్రాయడానికి అన్ని సంగతులు ఎలావచ్చాయో అనుకున్నా.

'అదిసరేకాని, నువ్వడిగిన ప్రశ్న ఒకదానికన్నా జవాబు చెప్పనిచ్చావుకాదు. పైగా కూడని పేజీకటి తెచ్చి నన్ను చదవమంటున్నావు. బాగుబాగు! అయినా అది మీ స్నేహితురాలు దమయంతీదేవిగారు ముసద్దీ చేసింది. అది నాకెందుకు? ఆడవాళ్ల భోగట్టాలు చదివి అర్థంచేసుకోవడానికి చాలా చాలా తెలిసివుండాలి. అన్నింటికన్నా ముందు మీ పుట్టింటి సంగతులు, దమయంతీదేవిగారి పుట్టింటి సంగతులు, మీ స్నేహితురాళ్ల సంగతులు, మీ వూళ్ళోవాళ్ల సంగతులు—'

'అంత యిష్టంలేకపోతే చదవక్కర్లేదు లెండి. నాకు వచ్చినప్పుడల్లా మిమ్మల్ని చదవమని యిస్తున్నానా? అసలు అది ఎంతో కోరికతో శ్రమపడి నాకువ్రాసింది. మీకు చూపడం న్యాయం కూడా కాదు. ఉత్తరం మామూలు కబుర్ల పోగుగా లేదు, చదవవలసిన వుత్తరంగదా అని మీకు ఇచ్చా...'

శ్రీమతికి నిజంగా మనస్సు చివుక్కుమందో, లేక నన్ను బెదిరిద్దామని అలా అన్నదో తేల్చుకోవడానికి వ్యవధి లేదు. ఒకవేళ ఆమెకు కోపంరాలేదని భావించి నేను వెట్టిగా మాట్లాడితే రెండు విధాల నష్టంవస్తుంది నాకు. ఇదివరకే కొంచెంగా కోపం ప్రారంభం అయితే అది మరీ ఎక్కువవుతుంది. కోపం లేకపోతే ఇప్పుడొస్తుంది. అందుకని 'ఇదిగో చూడు వసంతా! ఊరికే అన్నాగాని తప్పకుండా చదువుతా. అలావుంచు. ఇప్పుడే చదువుతా. నువ్వు వెళ్ళి త్వరగా వంటకాని.' అన్నాను కొంచెం తగుస్థాయిలోనే.

శ్రీమతి తిరిగి ఏమీ మాట్లాడకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

చేతిలోవున్న ఫైలు పూర్తిచేసిం తర్వాత వుత్తరం చదవడం మొదలుపెడదామా అనుకున్నా మొదట. అయితే శ్రీమతి కర్మంకాలక 'సర్‌ప్రయిజ్ విజిట్' చేసిందా అదొక తంటావచ్చి పడుతుందని ఫైలు అక్కడితో ఆపేసి ఉత్తరం తీశాను.

నే అనుకున్నట్లు అది మామూలు ఉత్తరం కాదు. పెద్దదే. చాట భారతంలావుందని లోలోపల విసుక్కున్నా. చదవక తప్పదు. అలాంటప్పుడు విసుక్కోవడం అర్థంలేని పని అనుకున్నా.

లోలోపల చదువుకుంటే, నేచదివానో లేదో శ్రీమతికి గట్టిగా తెలియడం కష్టం. ఏకంగా పైకిచదివితే శ్రీమతికి ఏవిధమైన సందేహంగాని వుండటానికి ఆస్కారం వుండదు. వంటింట్లోకి వినిపించేటట్లు చదవడం మొదలు పెట్టాను—

మద్రాసు,

ప్రియతమమైన వసంతకు — 31-8-58.

నువ్వు వ్రాసినవుత్తరం అందింది. సంగతులన్నీ తెలిసినాయి. వెంటనే జవాబువ్రాద్దామనుకున్నాగాని వీలుచిక్కలేదు. సంసారం అన్న తర్వాత పెద్ద ముంచుకుపోయే పనీ వుండదు. క్షణం తీరుబాటు వుండదు. ఏదో పని చేస్తూనే వుంటాం ఎప్పుడూ. అంతకీ చెయ్యవలసిన పనులు ఎదురుగుండా బోలెడు కనిపిస్తూనే వుంటాయి. ఒక్కమాటు చేసేసి, పని అయిపోయిందిగదా అని అనుకోవడానికి వీల్లేదు. అందులో పిల్లాపీచూవున్న మనవంటి వాళ్ళసంగతి అడగక్కర్లేదు. ఆదివారంవాడయితే ఎందుకనో తీరుబాటు దొరికినట్టనిపిస్తుంది. మీ బావగారు మాట్నీకి వెళ్ళారు. పెద్దపిల్ల లిద్దర్నీ వెంట తీసుకెళ్ళారు. డిస్నీ పిక్చరు. దుర్గ ఆడుకుంటోంది ప్రక్కవాళ్ల యింట్లో.

ఇప్పుడే తీరుబాటుగా వుంది. అందుకని యీ వుత్తరం వ్రాయగలుగుతున్నాను. దసరాకు రావలసిందని మా నాన్న మరీమరీ వ్రాస్తున్నాడు. మీ బావగారికి సెలవు దొరకాలి, ఆయనకు అత్తవారింటికి వెళ్లాలని మనసు కుదరాలి. లేకపోతే నన్నూ పిల్లల్నీ రైలెక్కిస్తానంటారు. మా నాన్నకు అమ్మకుమాత్రం పండక్కి ఇద్దరు కూతుళ్ళూ, ఇద్దరూ అల్లుళ్ళూ, మనవళ్ళూ మనవరాళ్లూ యీ సమయంలో వుండాలని అభిలాష. నేనుగాని, మా అక్క రేవతిగాని పండక్కి వెళ్ళకపోతే, మా అమ్మా నాన్నా దిగాలుపడి కూర్చుంటారు. 'ప్రతిపండక్కి రావడానికి వీలుంటుందా మామగారూ?' అని ఏ అల్లుడన్నా మాటవరసకు అంటేచాలు, ఇక మా నాన్న 'అవునోయ్! ఆడపిల్ల, అల్లుడూ ఈ తీపి మీకేం తెలుస్తుంది. మా దమయంతిని గాని రేవతిని గాని ఒకరోజు చూడకుండా వుండలేకపోయేవాణ్ని నాన్న కాపురానికి వెళ్ళకముందు. ఎప్పుడు పండగ వస్తుందా అని ఎదురు చూస్తుంటాను ఇప్పుడు...' అని అంటూ అప్రయత్నంగా ఉబికివచ్చే కన్నీటిని తుడుచుకుంటూ 'మాకు పెద్దవయస్సు వచ్చింది. ఎంతకాలం వుంటామో, ఎన్ని పండుగలకు మా తల్లుల్ని తీసుకురాగలమో చెప్పలేం. నామాట కాదనకండి. మా తల్లుల్ని కనీసం పండుగసమయంలోనైనా నాకు చూపండి' అంటాడు. చెప్పొచ్చిందేమంటే బహుశః పండక్కి మేం మనవూరు వెళ్ళొచ్చు. నువ్వూ మరిదిగారూ పిల్లలూ కూడ వస్తారనుకుంటాను. ఒకవేళ మేం దసరాకు వెళ్ళటం పడకపోతే సంక్రాంతికి తప్పకుండా వెళ్తాం.

నిన్ను కలుసుకుని అప్పుడే ఏడాది కావస్తోంది. మీ కేవకాయి జుట్టు తీయించడానికి తిరుపతి వచ్చినప్పుడు మద్రాసు వచ్చారు. ఆ వున్న రెండురోజులు ఎంతో హాయిగా గడిపాం. ఇప్పటికీ ఆ రెండు రోజుల సంగతి గుర్తు తెచ్చుకుంటుంటే ఎంతో ఆనందంగా వుంటుంది. మన చిన్నతనంలో మనవూళ్లో మన సంగతులన్నీ కళ్లకు కట్టినట్లనిపిస్తుంది.

మా శేషశాయిని ఊళ్ళో కాలేజిని ప్రాశాను. సంతోషం. చదువుమీద చిన్న తనంనుంచి మంచి శ్రద్ధ కలిగించాలి వాళ్ళకి. అయినా పిల్లల పెంపకం విషయంలో నీకు తెలియనిసంగతి ఏముంది? పైగా నే నీవగ్గర నేర్చుకోవలసిన సంగతులు చాలా వున్నాయి.

మా బావగారికీ నాకూ పిల్లల పెంపకం గురించి తరచు తర్జన భర్జనవరకు వస్తుంది. చివరకు ఏదోవిధంగా సర్దుకు పోతుంది. పిల్లల్ని అదుపులో పెట్టి వుంచడం చాలా అవసరం అంటాను నేను. పిల్లల అభిరుచులు వేరుగా వుంటాయి, సాధ్యమైనంతవరకు వాళ్ళయిష్టప్రకారమే మనం సర్దుబాటు కావడం మంచిదంటారు మా బావగారు.

సందర్భం వచ్చింది కాబట్టి, పైగా ఇప్పుడు కొంచెం తీరుబడిగా కూడవున్నా కాబట్టి ఒకచిన్న సంఘటనగురించి నీకు చెప్తాను.

మా దుర్గవుంది చూశావ్, దానికి ఎలాగైన మంకుతనం జాస్తి - మంకుతనం అన్న మాట వాడితే మా బావగారు ససేమిరా ఒప్పుకోరు. దుర్గకు వాళ్ళనాన్న దగ్గర తగని గారాబం-ఆమాట అన్నా యిష్టపడరు మా బావగారు. ఆయనదంతా అదోరకం ధోరణి.

నువ్వు మద్రాసువచ్చినప్పుడు మనతో ఎంతో కలివిడిగా తిరిగింది చూడు మాయింటిప్రక్క భాగంలో వుంటున్న కనకాంబ గారు,-ఆవిడ దగ్గర మాదుర్గకు మహా అలవాటు. అసలు కనకాంబగారి నైజమే అలాంటిది. నాతోకూడ ఎంతో చనువుగా వుంటుంది. 'ఒదినగారూ!' 'ఒదినగారు' అంటూ చాలా యిదిగా వుంటుంది. ఆవిడ భర్తకూడ అలాంటివాడే. దుర్గంటే చెప్పరాని ప్రేమ అందరకు. భగవంతుడు వాళ్ళకడుపున ఒక్క కాయకూడ కాయనీయలేదు. ఎప్పటికైనా దయరాకుండా వుంటుందా? తప్పకుండా ఆవిడ కడుపు పండుతుందని నా ఆశ.

నిమ్మదిగా మాదుర్గకు కనకాంబగారింట్లో పొద్దుటపూట టిఫిను అలవాటయింది.

వేళకు ఆ దంపతులు పిలవడం, యిది వెళ్లడం జరుగుతుండేది. ఆయన దాంతో ఒక గంటసేపు ఆడుకుంటుండేవారు.

నేను దుర్గను మందలించేదాన్ని. కాని మా బావగారు నన్ను కేకలేసేవారు. నే నేమీ చేయలేకపోయేదాన్ని. నాకుమాత్రం యిష్టం వుండేదికాదు ఎందుకనో.

క్రమక్రమంగా దుర్గకు వాళ్లింట్లో బాగా చేరిక అయింది. నాకావిడ దాని భోజనం వరకా అక్కడే. మనస్సులో చాలా బాధ పడేదాన్ని. పైకి అనడానికి వీలుండేదికాదు. మా బావగారు మాత్రం మామూలుగానే వుండేవారు. ఆయనకు పట్టేదికాదు. అంతకి రెండుమూడు రోజుల్లో ఆయనదగ్గర కదిపాను. 'ఏమండీ! దుర్గ [illegible] వాళ్లింట్లోనే భోజనం ఇక వున్నా బాగుందా చెప్పండి? మనపిల్ల మన యింటో వుండకుండా, భోంచేయకుండా ఇంకోళ్ల ఇంట్లో భోంచేయడం ఏమన్నా బాగుందా! మీరే చెప్పండి!' అన్నాను. ఆయన నవ్వారు నా మాటకి.

'పిచ్చిదానా! ఎందుకే ఇంత స్వల్ప విషయాన్ని గురించి యింత సీరియస్ గా ఆలోచిస్తున్నావ్! జీవితంలో అసలు పెద్ద పెద్ద సమస్యల్ని కూడ కొంప మునిగిపోయినట్టు ఆలోచించకూడదు. ఎందుకంటే జీవితం అంటేనే సమస్యల ప్రోగు. తెల్లవారి లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకునేవరకు ప్రతిదీ సమస్యే. సమస్యల్ని పరిష్కరించడంలోనే మనం సుఖంపొందాలి. అంతకుతప్ప వేరే అవకాశం వుండదు. సరే అదంతా వేరే విషయం అనుకో. ఇప్పుడు మన దుర్గసంగతి కదూ...ఏం తప్పా! చిన్న పిల్లగదా అని చేరదీస్తున్నారు. అదీగాక వాళ్లకి పిల్లలు లేరు. పిల్లలమీద వుండే మమకారంకొద్దీ మన దుర్గ అంటే అంత యిదవుతున్నారు.



చూస్తుంటూ పిల్లలు లేరన్న చింత
న్నారు తాత్కాలికంగా నయినా.
ప్ప పొరపాటని, నీ పిల్ల ఎక్క
పోతున్నట్లు రాత్రీ పగలు తెగ
న్నావే అర్థం పర్థం లేకుండా...'
ఉపన్యాస ధోరణిలో చెప్పుకుపో

ఆయన చెప్తున్న విషయాలు
బాగోదననే అర్థంచేసుకోకుండా
ఉన్నందుకు నాకు చిరాకుగానే

కోదండం కేసనేది. ఎప్పుడో ఒక
అనం, అదివెళ్ళడం, కానేపువుండి
యంటే. నేను కాదనడంలేదు. అది
లేదు. ఎప్పుడూ అక్కడే, అన్నీ
బద్ది మరీ అన్యాయంగావుండే.
న్ని పిలిస్తే, మందలిస్తే మీతో
రమే. మనపిల్ల మనయింట్లో తిన
రాయివాళ్ళయింట్లో తినడం
న్యాయంగావుందేమో ఆలోచిం
అన్నాను.
రా దారిలోకి. వాళ్ళు పరాయి
అన్నభావం నిన్నుపట్టుకు పీకు
అకే మీ అన్నయ్యగారి ఇల్లనుకో.
ంగా మీఒదిన అనుకో. అప్పుడు

నువ్వు ఇలా కలబాడుకునేదానివా? పక్కన
పేనులా వుండేదానివి. దుర్గ ఒక్కతేగాదు.
మగపిల్లలిద్దరూ వెళ్తున్నా వూరుకునేదానివి.
వాళ్ళు మమ్మల్ని పరాయివాళ్ళుగా చూస్తు
న్నారా? మచ్చుకైనా లేదు. ఆ కనకాంబ
నన్ను పయాపా అన్నగారికంటే ఎక్కు
వగా చూస్తుంది. నిన్ను మటుకు సొంత వదిన
గారికంటే ఎక్కువగా చూడటంలేదూ?
వాళ్ళు అంతలా మనతో కలిసిపోయినప్పుడు
నువ్వుమాత్రం ఎందుకని కలియకూడదూ?
వాళ్ళు మనబంధువులే అని ఎందుకు అనుకో
కూడదూ? నీలోవున్న బలహీనతను పోగొట్టు
కోవాలి ముందు. హృదయం ఇచ్చినవాళ్ళకి
హృదయం ఇవ్వడం నేర్చుకోవాలి.
స్నేహసంబంధంమాత్రం తక్కువ అనుకుం
టున్నావా? నన్నడిగితే రక్తసంబంధం
కంటే ఎన్నోరెట్లు గొప్పదంటాను. అసంగతి
గుర్తుపెట్టుకో. అందుకని దుర వాళ్ళింట్లో
అన్నంతిన్నంతమాత్రాన, వాళ్ళతో చనువుగా
వుంటున్నంతమాత్రాన వచ్చినవష్టం లేదు.
పిల్లలమీదుండే మనుకారంవల్ల మన దుర్గను
వాళ్ళు చేరదీసుకున్నారు...' ఆయన ఉప
న్యాస ధోరణిలో మాట్లాడుతున్నారు.
నాకు నచ్చలేదు. అక్కడినుంచి లేచివెళ్ళి
నానని చూసుకున్నాను.

నా మనస్సుమాత్రం చాలబాధపడింది.
నేను నిమ్మదిగా ఎంతవారిస్తున్నా దుర్గ
వెళ్ళడం, మీ బావగారేమో ఇలా మాట్లా
డడం! పుండుమీద కారం జల్లినట్లయింది.
స్త్రీ సహజమైన పట్టుదల నాలోబాగా
తలెత్తింది.

ఇదివరకు కనకాంబగారికి చాలా తడవలు
చెప్పాను. అదేవిటి ఒదినగారూ? పిల్ల
మీయింట్లో భోంచేయడం ఏమిటి!' అనే
దాన్ని 'పోన్లెస్తురూ! ఒదినగారు. ఆమాట

మీరు ఎప్పుడూ అం
టున్నదే. దుర్గకూ
పిలేక అనుకోండి
అనేది.

ముగ్గురుకు మూ
లే. దుర్గవినిపించు
కోదు. ఆయనేమో
మాట్లాడితే సిద్ధాం
తాలు చెప్తారు
నాకు. కనకాంబ



# పిల్లలు - పెద్దలు

గారు పెద్దగా శాస్త్రక్షునపట్టించు కోరు. చాలా తేలికగానవ్వుతూ రెండు ముక్కల్లో సమాధానం చెప్తుంది.

వీళ్ళధోరణి చూస్తున్న కొద్దీ నాకు పట్టుదల పెరుగుతోంది. నేను ఓడిపోకూడదని నిర్ణయించుకున్నాను.

ఒకనాడు మీ బావగారు ఆఫీసుకు వెళ్ళిన తర్వాత దుర్గ కనకాంబగారింట్లో వుంటే రమ్మని పిలిచాను. రాలేదు. నాకు కోపం ఎత్తింది. గబగబా వాళ్ళింటికి వెళ్ళాను. దుర్గను రెండు అంటించాను. కనకాంబగారు అడ్డొచ్చింది. నోటికివచ్చినట్లల్లా చడామడా అనేశాను, ఇదివరకు నుంచి అనదలచుకున్న నాలుగు ముక్కలూ. అవన్నీ యిక్కడ వ్రాయటానికే సిగ్గనిపిస్తోంది. అయితే ఆక్షణం అలాంటిది.

ఆవిడ నిర్ఘాంతపోయింది. అంత కోపంగా ఎప్పుడూ నానోటివెంట మాటలు రావడం ఆవిడవినలేదు. 'ఏమిటండీ ఒదినగారూ! అంతకోపం. పసిపిల్ల! అర్థంపర్థం తెలియనిది దుర్గ. తప్పేముంది? నన్ను అనండి నేనుపడతాను. అంతేకాని ఆపిల్లను కొడతారా ఒదినగారూ!' అంది.

'చాల్చాలే వూరుకోవమ్మా! నవ్వొచ్చిపోగలరు. పిల్లను వదలవంటావు ఇరవైనాలుగు గంటలూ. ఇదివరకు లక్షసార్లు చెప్పాను. దానికి ఇక్కడ అన్నం పెట్టొద్దమ్మా అని. వింటేనా' ఇంకా చాలామాటలు అనిచ్చాను. ఆవిడ జవాబు చెప్పలేదు.

చివరకు అంది 'చూడండి ఒదినగారూ! మీకన్నీ తెలుసు. దుర్గను ఏమీ అనకండి. మీ యిష్టప్రకారమే కానీయండి. మీకు ఇంత కష్టం కలుగుతుందని, ఇంత కోపం వస్తుందని అనుకోలేదు. మాకు దుర్గమీద వుంటే ప్రేమ కొద్దీ చేరదీశాం. మీదయ. మీకుగిట్టిగా వద్దంటే నేను మాత్రం ఎందుకు అన్నం పెడతాను. మీ యింట్లోనే పెట్టండి.'

దుర్గను గొరగొరా ఈడ్చుకుపోయాను మా యింట్లోకి.

తర్వాత దుర్గను ఇంట్లోనుంచి కదల నివ్వలేదు. ఏడ్చి యేడ్చి పడుకుంది. లేచి తిరిగి మారాం పెట్టింది. పట్టుబలవంతం మీద ఇంట్లో నేవుంది. రాత్రి ఏడుగంటలయ్యాక మీబావగారు ఆఫీసునుండి వచ్చారు.

భోజనం వేళ కావచ్చింది. దుర్గ యింట్లో వుండటంచూసి ఆశ్చర్యపోయారు. కాని దుర్గ అప్పటికే వసుగుడు ప్రారంభించింది. ఆ వసుగుడు ఆయన వినిపించకుండా వుండాలని దుర్గను వంటింట్లోకి తీసుకెళ్ళాను. భోజనాల ఏర్పాట్లు పూర్తిచేశాను. దుర్గకు కూడ కంచం పెట్టాను.

ఆ కంచం చూసిన దగ్గర్నుంచి 'అత్తగారింటికి పోతా' అని పెద్దపెట్టున ఏడుపు ప్రారంభించింది. నాని సోయసొక్కాను. కానీ వూరుకోలేదు. ఇంతలోకే మీ బావగారొచ్చారు వంటింట్లోకి. తండ్రినిచూసి దుర మరీ బిగరగా ఏడవటం ప్రారంభించింది.

'ఇదంతా ఏమిటి?' అని కోపంగా అడిగారు మీ బావగారు. ఏం జవాబు చెప్పాలో అర్థంగాక మాట్లాడకుండా వూరుకున్నాను.

ఆయనకు అంతా అర్థమయినట్లుంది. ఉగ్రమూర్తి అయిపోయారు. కోపం దిగమింగుకున్నట్టున్నారు.

కనకాంబగారింట్లో పెద్దగా మాటలు వినబడుతున్నాయి. భార్యాభర్తలు ఘర్షణపడుతున్నట్టున్నారు. 'పో! దుర్గను తీసుకురా' అని ఛెళ్ మని దెబ్బవేసినట్లు వినిపించింది.

మీ బావగారు తిరిగి ఉగ్రమూర్తి అయ్యారు. దుర్గను తీసుకువెళ్ళేందుకు సిద్ధమయ్యారు. నాకు ఎక్కడలేని అభిమానం, కోపంవచ్చింది. అడ్డు తగిలి 'వీల్లేదు' అన్నాను.

ఎన్నడూలేంది ఆ క్షణంలో మీ బావగారు నా చెంపమీద ఛెళ్ మని కొట్టి 'అతలికి పో' అని దుర్గను కనకాంబగారింట్లోకి తీసుకుపోబోయారు. అప్పుడే ఆ ఆవిడ మా యింట్లోకి వస్తుంది దురకోపం. దుర్గ గభాలున ఆవిడ చంక ఎక్కింది.

ఆ మర్నాడు నేను, కనకాంబగారు ఒకరి కొకరు అనేక క్షమార్పణలు చెప్పుకున్నాం. తిరిగి మామూలుగా కలిసిపోయాం. దురవాళ్ళ ఇంటికివెళ్ళే విషయంలో ఎప్పుడూ నేను అడ్డుపెటలేదు.

ఇది నీకు తెలియజేద్దామనుకున్న సంఘటన. మనం కలుసుకోవడం ఇప్పుడిప్పుడే వీలుపడదేమోనని ఇదంతా వుత్తరంలో వ్రాశాను.

న్యాయంగా ఇది వుత్తరంలో వ్రాయతగింది కాకపోయినా నీకు కావాలనే వ్రాస్తున్నా. ఈ సంఘటన నా జీవితంలో మరచిపోను. నాకు గొప్ప పాఠం నేర్పింది. గొప్పసత్యం తెలిసివచ్చింది.

ఇప్పటికే చాలా పెదవుత్తరం అయింది. త్వరలో జవాబు వ్రాస్తావుగదూ!

మీ శేషగారికి, మాణిక్యానికి నా ఆశీస్సులు. మా మరిదిగారికి నమస్కారాలు. మీ క్షేమసమాచారాలు త్వరలో వ్రాయకోర్తాను. నీ వుత్తరంకోసం నిరీక్షించే

నీ దమయంతి.

నా గొంతుపాడిఆరిపోయినట్లయింది. ఆ వుత్తరం చదవడం పూర్తయ్యేసరికి.

'వసంతా! త్వరగా మంచినీళ్లు కావాలి!' అని కేకేశాను.

శ్రీమతి మంచినీళ్ళు లేకుండానే వచ్చి 'అదేమిటండీ! వంటయిపోయింది వడ్డించబోతుంటే ఇప్పుడు మంచినీళ్ళేమిటి!' అని దీర్ఘంతీసింది.

"ఇంకా నయం. అంత వుత్తరం చదివావు తెలుసా!' అన్నాను.

'గొప్పపని చేశారు...అన్నానికి రండి' అని వెళ్ళిపోయింది వంటింట్లోకి వడ్డించటానికి.

★


# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయకమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు మూత్రంగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ధారమ్" మూత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్రాణావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర, 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము :

Venus Research Laboratory (A.P.W)

P. O. Box No. 587, Calcutta.